# పాలంబడి

# పొలం బడి

చీడ, పీడల నియంత్రణకు రసాయనిక పురుగు మందుల వినియోగం నానాటికీ పెరుగుతున్నందున సాగుఖర్చు మరియు నాసిరకం ఉత్పత్తులు పెరగటానికి దారి తీస్తున్నది. ఫలితంగా తక్కువ మార్కెట్ రేటు, తక్కువ లాభాలు వస్తున్నవి. దీనిపై రైతులకు శిక్షణ ఇవ్వటానికి 'పొలంబడి' అనే పథకాన్ని రూపొందించటం జరిగింది.

## లక్ష్యాలు

సమగ్ర పంటల సాగులో రైతులను శాస్త్రీయపరంగా నిష్ణాతుడిని చేసి ఆచరించవలసిన శాస్త్రీయ పద్ధతులను నిర్ధారించి, ప్రజ్ఞ కలుగజేయుట, ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచుట, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి సాధించుట, ఎక్కువ లాభం పొందుట, పంట దిగుబడులను స్థిరీకరించుట, పర్యావరణమును పరిరక్షించుట, పొలంబడి ముఖ్య ఉద్దేశ్యం.

**సమగ్ర పంటల యాజమాన్యం = సమగ్ర పోషక యాజమాన్యం + సమగ్ర సస్యరక్షణ + పంట సాగు పద్ధతులు (వ్యవసాయ యాంత్రీకరణతో సహా)**

## పొలంబడి యొక్క ముఖ్య సూత్రాలు

- ఆరోగ్యమైన పంటలను పెంచడం
- మిత్ర పురుగులను సంరక్షించడం
- క్రమం తప్పకుండా పొలం (క్షేత్రం) పరిశీలించడం
- రైతులను పంటల ఆవరణాన్ని అర్థం చేసుకొని వారి వృత్తిలో నైపుణ్యం సంపాదించడం



పొలం బడి కార్యక్రమం పంట విత్తనం విత్తుట నుండి దిగుబడి (పంట కోత) వరకు నిర్వహింపబడును. ఋతువుల ననుసరించి వాతావరణ పరిస్థితులను బట్టి ప్రతీ పంటలో వచ్చే మార్పులను పరిశీలించుచూ విశ్లేషించుటయే పొలంబడి కార్యక్రమం. వారంలో, నిర్దేశించిన ఒక రోజున క్షేత్రపరిశీలన జరుపబడును.

| | | |
|---|---|---|
| పొలంబడి పరిమాణం | : | 10 హెక్టార్లు |
| రైతుల సంఖ్య | : | 30 |

పొలంబడి అధ్యయనం శిక్షణ పొందే ఒక రైతు పొలంలో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహింపబడును. ఈ పొలం నందు శిక్షణ పొందువారు సాధారణ ప్రయోగాలు / ప్రామాణీకరణ ప్రయోగాలు చేస్తారు. పంటపొలంలో వ్యవసాయ జీవావరణ విశ్లేషణ చేస్తారు.

1. ఈ శిక్షణ పూర్తిగా క్షేత్రపరమైనది. రైతుల భాగస్వామ్యము వారి ఆవిష్కరణలపై ఆధారపడినది అనగా "చేస్తూ నేర్చుకోవడం".
2. ఈ శిక్షణ రైతుకు తన సొంత క్షేత్రములో శాస్త్రబోధన చేయుటకు ఉద్దేశించబడినది.
3. శిక్షణా ప్రణాళిక స్థానిక అవసరాలపై ఆధారపడును. రైతులే తమకు అవసరమైన, అర్థవంతమైన విషయములను నిర్ణయిస్తారు.

### పొలంబడి అభ్యాసన క్షేత్రం

| సమగ్ర పంటలయాజమాన్యం | క్షేత్రనిర్ధారితకు | రైతు ఆచరించు పద్ధతులు |
|---|---|---|
| ½ ఎకరము | 1.00 ఎకరము | ½ ఎకరము |

## నియమ నిభందనలు

పొలంబడి కార్యక్రమాన్ని 2018-19 సం॥లో వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, బహుళార్థ సాధక విస్తరణ అధికారులు ఎన్నుకొనబడిన గ్రామాలందు నిర్వహించవలెను.

పొలంబడి ప్రణాళిక దానికి నిర్దేశించిన పరిమితులను అనుసరించి జరుపబడును. నిధులు, సంబంధించిన ప్రణాళిక నుండి వినియోగించవలెను. వ్యవసాయ / వ్యవసాయ విస్తరణ / బహుళ విస్తరణ అధికారులందరూ కేటగిరీ ప్రకారం పొలంబడిని నిర్వహించవలెను.

వ్యవసాయాధికారి మండలంలో ప్రతీ సీజన్ నందు (పథకము ఏదైననూ) పొలంబడి నిర్వహించవలెను. పొలం పిలుస్తోంది కార్యక్రమమును దృష్టిలో ఉంచుకొని, వారంలో ఒకరోజు అనగా గురువారం తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలెను.

వ్యవసాయ విస్తరణ అధికారులు, బహుళార్థ సాధక విస్తరణ అధికారులు ప్రతీ గురువారం వ్యవసాయాధికారి నిర్వహించునట్టి పొలంబడి కార్యక్రమమునకు తప్పనిసరిగా హాజరై, ఈ పొలంబడిలో శిక్షణ పొంది, వారికి కేటాయించిన పొలంబడిని శుక్రవారం నాడు వారి సొంత పొలంలో నిర్వహించవలెను.

జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు తమకు కేటాయించిన లక్ష్యాల ప్రకారంపొలంబడి కార్యక్రమం నిర్వహించవలెను. నిర్వహణ సమయంలో ఏదైనా సీజన్నందు పంటలో మార్పు చేయవలసి వచ్చినచో ఈ కార్యాలయంనకు కారణములతో సహా తెలియజేయవలెను.

వరి పొలంబడి నేరుగా విత్తే పద్ధతి / డ్రమ్ సీడర్ పద్ధతి / మాడిఫైడ్ యస్ఆర్ఐ / సెమీ మాడిఫైడ్ ఎస్ఆర్ఐలలో వీలైనచోట్ల నిర్వహించవలెను.

## లక్ష్యాలు మరియు బడ్జెట్

2018-19సం॥లో 735 పొలంబడులు నిర్వహించుటకు ప్రతిపాదించబడినవి. వీటిలో 297 పొలంబడులు (ఎఫ్ఎఫ్ఎస్), NFSM – నూనెగింజల పథకము క్రింద నిర్వహించవలెను. దీనికై భారత ప్రభుత్వము తెలిపిన ఆచరణాత్మక మార్గదర్శకాలను అనుసరించి NFSM – నూనెగింజల పథకంలో ప్రతీ పొలంబడి (FFS) కి రూ.26,700 ప్రకారము మొత్తము రూ.79.30 లక్షలు ఆర్థిక వనరులు కేటాయించబడినవి. ఒక్కొక్క పొలంబడి నిర్వహించుటకు మరియు 29 మంది రైతులకు పంపిణీ చేయు జీవకారకాలతో కలిపి మొత్తం ఖర్చు రూ.34,200/- అంచనా వేయబడినది. ఎన్ఎంఓపి నూనెగింజల నుండి లభించు రూ.26,700 పోగా మిగిలిన రూ.7,500 SDP (రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక) నుండి భరించవలెను. 297 పొలంబడులు నిర్వహించుటకు ఎస్డిపి క్రింద రూ.22.28 లక్షలు మరియు NFSM – నూనెగింజల క్రింద రూ.79.30 లక్షలు, మొత్తం కలిపి రూ. 101.57 లక్షలు కేటాయించడమైనది.

ఇవికాక కేవలం, ఎస్డిపి క్రింద 106 వరి పొలంబడులు, 206 పప్పుధాన్యాల పొలంబడులు, 55 మొక్కజొన్న పొలంబడులు మరియు 71 ప్రత్తి పొలంబడులు మొత్తం 438 పొలంబడులు రూ. 150.76 లక్షల ఆర్థిక వనరులతో నిర్వహించుటకు నిశ్చయించబడినది.

2018-19 సం॥నకు వివిధ పంటలలో 735 పొలంబడులకై రూ.230.05 లక్షలు (ఎన్ఎంఓపి క్రింద రూ.79.30 లక్షలు, ఎస్డిపి క్రింద రూ.150.76 లక్షలు) ఆర్థిక వనరులు కేటాయించబడినవి.

2018-19 సం॥నకు పొలంబడులకు కేటాయించిన తాత్కాలిక, భౌతిక, ఆర్థిక కేటాయింపులు అనుబంధంలో చూపబడినవి.

## 2018-19 సం॥ పొలంబడి కార్యక్రమం యొక్క భౌతిక మరియు ఆర్థిక అక్ష్యములు

| క్ర. సం | జిల్లా | 2018-19 | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | భౌతికం | | | | ఆర్థికం లక్షలలో (స్కీమ్) | | | | ఆర్థికం లక్షలలో (ఎస్.డి.పి) | | | | మొత్తం | | | |
| | | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం | జనరల్ | ఎస్సి | ఎస్టి | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 32 | 6 | 2 | 40 | 3.20 | 0.53 | 0.27 | 4.01 | 6.55 | 1.14 | 0.34 | 8.03 | 9.76 | 1.67 | 0.61 | 12.04 |
| 2 | విజయనగరం | 38 | 7 | 4 | 49 | 5.87 | 0.80 | 0.53 | 7.21 | 6.62 | 1.21 | 0.67 | 8.51 | 12.50 | 2.02 | 1.20 | 15.72 |
| 3 | విశాఖపట్నం | 21 | 1 | 6 | 28 | 2.14 | 0.00 | 0.53 | 2.67 | 4.76 | 0.22 | 1.16 | 6.13 | 6.89 | 0.22 | 1.70 | 8.80 |
| 4 | తూర్పు గోదావరి | 23 | 6 | 2 | 31 | 0.53 | 0.27 | 0.00 | 0.80 | 6.27 | 1.27 | 0.53 | 8.08 | 6.81 | 1.54 | 0.53 | 8.88 |
| 5 | పశ్చిమ గోదావరి | 23 | 2 | 3 | 28 | 1.60 | 0.27 | 0.00 | 1.87 | 5.50 | 0.29 | 0.65 | 6.44 | 7.10 | 0.56 | 0.65 | 8.31 |
| 6 | కృష్ణా | 36 | 10 | 4 | 50 | 0.80 | 0.27 | 0.27 | 1.34 | 9.62 | 2.33 | 0.82 | 12.77 | 10.42 | 2.59 | 1.09 | 14.11 |
| 7 | గుంటూరు | 48 | 9 | 5 | 62 | 0.80 | 0.27 | 0.27 | 1.34 | 13.35 | 2.11 | 1.08 | 16.53 | 14.15 | 2.38 | 1.34 | 17.87 |
| 8 | ప్రకాశం | 45 | 10 | 3 | 58 | 3.47 | 0.27 | 0.27 | 4.01 | 10.59 | 2.33 | 0.58 | 13.50 | 14.06 | 2.59 | 0.85 | 17.51 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 21 | 5 | 1 | 27 | 1.60 | 0.53 | 0.00 | 2.14 | 5.15 | 0.84 | 0.22 | 6.20 | 6.75 | 1.37 | 0.22 | 8.34 |
| 10 | కర్నూలు | 127 | 18 | 5 | 150 | 13.35 | 2.67 | 0.53 | 16.55 | 26.13 | 2.85 | 0.91 | 29.89 | 39.48 | 5.52 | 1.45 | 46.45 |
| 11 | అనంతపురము | 77 | 20 | 3 | 100 | 13.88 | 4.27 | 0.53 | 18.69 | 12.45 | 2.26 | 0.41 | 15.12 | 26.33 | 6.53 | 0.95 | 33.81 |
| 12 | వై.ఎస్.ఆర్.కడప | 43 | 9 | 2 | 54 | 6.94 | 1.60 | 0.53 | 9.08 | 7.43 | 1.20 | 0.15 | 8.78 | 14.37 | 2.81 | 0.68 | 17.86 |
| 13 | చిత్తూరు | 45 | 9 | 4 | 58 | 7.21 | 1.87 | 0.53 | 9.61 | 7.84 | 1.00 | 0.54 | 9.38 | 15.05 | 2.86 | 1.08 | 18.99 |
| వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం | | | | | | | | | | 1.39 | | | 1.39 | | | | 1.39 |
| | | 579 | 112 | 44 | 735 | 61.41 | 13.62 | 4.27 | 79.30 | 123.65 | 19.04 | 8.07 | 150.75 | 183.67 | 32.65 | 12.34 | 230.05 |